

పుల్కల్ : సింగూరు లో దశాబ్ది సంపద వనాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి



జహీరాబాద్ : అర్బన్ ఫారెస్టులో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



నారాయణఖేడ్ : హరితోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

# మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్
- జోగిపేటలో ఘనంగా హరితోత్సవం
- సింగూరు లో సంపద వనం ఏర్పాటు
- సంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి
- అంబరాన్నంటిన సంబురాలు



అందోల్: జోగిపేటలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

సంగారెడ్డి న్యూస్ నెట్‌వర్క్, జూన్ 19: మొక్కల పెంపకంతోనే మానవాళి మనుగడ ఆధారపడి ఉన్నదని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. దీన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలని సూచించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జోగిపేటలో విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి మొక్కలు నాటి హరితోత్సవాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

అంతకు ముందు జోగిపేట ఎన్టీఆర్ స్టేడియంలో రూ. కోటి వ్యయంతో నిర్మించిన వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించారు. జహీరాబాద్ పట్టణ సమీపంలోని అర్బన్ పార్కులో ఏర్పాటు చేసిన హరిత దినోత్సవంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పాల్గొని మొక్కలు నాటారు. న్యాల్‌కల్ మండలంలోని హుస్సెల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన హరితోత్సవ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో మొక్కలను నాటడం మానవ మనుగడకు తోడ్పాటునందిస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టు వద్ద హరితోత్సవ కార్యక్రమానికి జడ్పీ చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా మాజరయ్యారు. సంగారెడ్డి జిల్లా లోనే మొట్ట మొదటిగా సింగూరు ప్రాజెక్టు సమీపంలో దశాబ్ది ఉత్సవాలకు గుర్తుగా తెలంగాణ దశాబ్ది సంపద వనాన్ని ఏర్పాటు చేశారు. 2ఎకరాల స్థలంలో 1500 మొక్కలను నాటారు.



రాయికోడ్ : సింగితంలో మొక్కలు నాటుతున్న జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు మల్లిఖార్జున్‌పాటిల్, మండల అధ్యక్షుడు బస్వరాజుపాటిల్



న్యాల్‌కల్ : మల్గిలో హరితహారం ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కోహీర్ : బిలాల్‌పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న పంచాయతీ అధికారి రఘు



సిర్గాపూర్ : సంపద వనాలను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ ప్రయాగబాయి, ఎంపీడీవో సుజాత



నిజాంపేట : హరితోత్సవంలో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మనూరు : బాదల్‌గావ్ గ్రామంలో మొక్కలు నాటుతున్న అధికారులు



నాగల్‌గిద్ద : గోప్యానాయక్ తండాలో హరిత హారంలో మొక్కలు నాటుతున్న గ్రామస్తులు

## ప్రతి సోమవారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

న్యాల్‌కల్, జూన్ 19 : మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమవారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నామని వైద్యాధికారి నృపేన్ చక్రవర్తి తెలిపారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు చేతి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆరోగ్య కేంద్రంలో చేతితో చేసే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను చేస్తున్నామన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్యామల, మల్లికార్జున్, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఇంటింటా సర్వే

కోహీర్, జూన్19: మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం బూత్‌స్థాయి అధికారులు ఇంటింటా సర్వే చేపట్టారు. ఓటరు జాబితాలను సరి చేసేందుకు వారు వివరాలను సేకరించారు. మరణించిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలిగించేందుకు వివరాలను నమోదు చేశారు. అర్హులకు ఓటు హక్కును కల్పించేందుకు దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కోహీర్, జూన్19: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోహీర్ పట్టణంలో సోమవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. ఎస్సై సురేశ్ తెలిపిన వివరాలు ప్రకారం.. కోహీర్ పట్టణానికి చెందిన ప్రదీప్‌కుమార్(35) కూరగాయల వ్యాపారం చేసేవాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ సోమవారం తన ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెళ్లి చూసేసరికి అప్పటికే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## దాసరి లక్ష్మారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

జహీరాబాద్, జూన్ 19 : దాసరి లక్ష్మారెడ్డి మృతి బీఆర్ఎస్‌కు, జహీరాబాద్ ప్రజలకు తీరని లోటని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని రంజోల్ శివారులో శుభం కన్వేషన్‌లో ఆయన దశ దిన కర్మను కుటుంబ సభ్యులు నిర్వహించగా, పలువురు నాయకులు పాల్గొని చిత్ర పటానికి పూలమాల వేసి నివాలర్పించారు. సీఎం కేసీఆర్‌కు సన్నితుడిగా ఉంటూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ముందుకు పోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మౌలిక సదుపాయల కల్పన చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు చింతాప్రభాకర్, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మైనార్టీ కమిషనర్ సభ్యులు తన్వీర్, బీఆర్ఎస్ నాయకులు జైపాల్‌రెడ్డి, ఎంజీ. రాములు, విజయ్‌మోహన్‌రెడ్డి, గుండప్ప, కుటుంబ సభ్యులుతో పాటు పలువురు పాల్గొన్నారు.



దాసరి లక్ష్మారెడ్డి దశ దిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతాప్రభాకర్

## బసవ వేడుకలకు ఆహ్వానం

కోహీర్, జూన్ 19 : సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 27న నిర్వహించే వేడుకల్లో పాల్గొనాలని వీర శైవ లింగాయత్ సమాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాశ్ కోరారు. సోమవారం బడంపేట రాచన్నస్వామి దేవాలయ ఈవో శివరుద్రప్పతో పాటు అర్చకులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. 27న ఆది జగద్గురు పంచాచార్య యుగమానోత్సవం, మహాత్మా బసవేశ్వర జయంతోత్సవాలను నిర్వహించేందు కు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Tata Capital Housing Finance Limited, is intended to accept the under mentioned property standing in the name of Mrs. Byndla Saritha W/o. Mr. Byndla Kumar as a security for a loan/ credit facility requested by one of its customers. In case anyone has got any right/ title/ interest/ claims over the under mentioned property, they are advised to approach the Bank within 7 days along with the necessary proofs to substantiate their claim. If no response is received within **7 days**, it is presumed that the property is free of any charge/ claim/ encumbrance and Bank shall proceed with the mortgage.

**Details of the Property**

All that the House on Residential House bearing No. 2-6, (PTIN No. 1130200066) admeasuring 133.0 Sq. Yards or 111.2 Sq. Meters, with consisting of built up area of 900 Sq. ft, covered with Mangaloor tiles, situated at Patancheru (GHMC) town and Mandal, Sangareddy District and bounded by: **North:** GHMC Road, **South:** Komaragudem Yadaiah, S/o. Mr. Yellaiah, **East:** Ganta Narayana **West:** 10' Wide Road.

**Sd/- G.THIRUPATHI REDDY,** Advocate
Flat No 201, Veeru Castle Apartments,
Near Ganesh Temple, Durga Nagar
Colony,Punjagutta, Hyderabad 500082